
www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 18 సెప్టెంబర్ 2024



నేడు ఏచూరి సంస్మరణ సభ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభను సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో జరిగే సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి, మాజీ మంత్రి పరసారత్నం, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం, స్విమ్స్ మాజీ డైరెక్టర్ బి. సుబ్రహ్మణ్యం, ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు కెవి చౌదరి, మోహన్ కుమార్ రాజు, మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతా మోహన్, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, జనసేన నాయకులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, ఆర్‌పిఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి అంజయ్య, గోవిందధామం వ్యవస్థాపకులు టింకయల దామోదరం పాల్గొంటున్నారు. ఉదయం 10.30 గంటలకు జరిగే సభకు అభిమానులు విచ్చేసి నివాళి అర్పించాలని కోరారు.

డ్వాక్రా 'వెలుగు'లో... 'చీకటి' కుంభకోణం..!

ఆరేళ్లలో రూ.1.89 కోట్లపైనే పక్కదారి..



'యూనియన్' బ్యాంకర్లకూ వాటా
చియ్యవరంలో పొదుపు మహిళలే సమిధలు

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి

చియ్యవరం వెలుగు చీకటి కోణంలో సంఘమిత్రల పాత్ర ఎంతుందో..! అంతకుమించి యూనియన్ బ్యాంకు అధికారుల నిర్లక్ష్యమూ అంతే ఉందని చెప్పుకోవాలి. సాధారణంగా వెలుగు శాఖ ద్వారా పొదుపు సంఘాలకు బ్యాంకు రుణాలు, స్త్రీ నిధి, ఉన్నతి, వివో రుణాలు అందిస్తూ ఉంటారు. వీటిలో బ్యాంకు రుణాలు మాత్రం సదరు బ్యాంకు నుంచి నేరుగా పొదుపు సంఘాల సభ్యుల ఖాతాలకు వెళుతుంది. తక్కిన మూడు రకాల రుణాలు వివిధ రూపాల్లో సంఘ సభ్యులకు చేరుతాయి. అయితే చియ్యవరంలో 51 పొదుపు సంఘాలు ఉండగా 70 శాతం రుణాలు యూనియన్ బ్యాంకు ద్వారా ఇచ్చినవే అధికం. గత ఆరేళ్ళలో సంఘమిత్రలు పక్కదారి పట్టించిన రూ.1.81 కోట్ల డబ్బులో అధిక భాగం యూనియన్ బ్యాంక్ నుంచి పొందినవే. అయితే గడువులోగా యూనియన్ బ్యాంకుకు చేరాల్సిన రూ.1.81 కోట్ల ప్రజాధనం పక్కదారి పట్టినప్పుడు ఆ బ్యాంకు అధికారులు ఎందుకు పరిశీలించలేదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా బ్యాంకుల నుంచి రుణాలు పొందుతున్న పొదుపు సంఘాలు సక్రమంగా అప్పు చెల్లించకుంటే సదరు బ్యాంకు అధికారులు 90 రోజులకు ఒకసారి ఆయా గ్రూపుల స్థితిగతులపై వెలుగు అధికారులకు మెమో పంపి సమీక్ష చేస్తుంటారు. అవసరమైతే ఫీల్డ్ విజిట్ చేయాల్సి ఉంది. మరి యూనియన్ బ్యాంక్ నుంచి ఈ ఆరేళ్ళలో ఎందుకు ఒక్క మెమో కూడా వెలుగు కార్యాలయానికి వెళ్లలేదన్నది అసలు ప్రశ్న. చియ్యవరంలో దాదాపు 47 గ్రూపుల నుంచి సక్రమంగా బ్యాంకుకు అప్పు జమ కాకున్నా యూనియన్ బ్యాంకు కొత్త రుణాలు ఎలా ఇచ్చారనేది మరో ప్రశ్న. సంఘమిత్రలతో కొందరు బ్యాంకు అధికారులు కుమ్మక్కై విధివిధానాలను, నిబంధనలను తుంగలో తొక్కి చేతివాటం ప్రదర్శించారనడానికి ఇదో ఉదాహరణ. అంతేకాకుండా 2022లో చేమూరు గ్రామానికి చెందిన చేమూరు అమ్మ అనే గ్రూపు నుంచి రోశమ్మ అనే గ్రూపు సభ్యురాలి ఖాతా నుంచి ఆమె కుమారుడు గురవయ్యకు రూ.33 వేలు ఆ సంఘం తీర్మానం లేకుండా బదిలీ చేసింది. చియ్యవరం భాగ్యలక్ష్మి గ్రూపులో 2024, మార్చి 19న 7 వేలు అప్పు కట్టినట్లు బ్యాంకు స్టేట్మెంట్‌లో ఉండగా, రసీదులో మాత్రం రూ. 72 వేలుగా ఉంది. కానీ ఆ రసీదులో కట్టిన తేదీ 16 అని ఉండగా సీలు మాత్రం 19 అని ఉంది. కౌంటర్ ఓచర్ ను బ్యాంకు అధికారులు సమాచారం నింపకుండానే ఇచ్చేయడం కొసమెరుపు.

పేద, దళిత పొదుపు మహిళల కాయ కష్టాన్ని కొందరు వెలుగు సిబ్బంది దోచుకుంటున్నారు. మన వాళ్ళే కదాని నమ్మినందుకు నిలువునా ముంచేశారు. కొంతమంది వెలుగు సిబ్బంది చేతివాటానికి కొందరు బ్యాంకర్లు సహకారం అందిస్తుండటంతో చెమటోడ్చి రుణాలు కడుతున్న పొదుపు మహిళల సొమ్ము పక్కదారి పడుతోంది. ఇటీవల చియ్యవరం పొదుపు సంఘాల ఆర్థిక కుంభకోణం దీనికి అసలైన ఉదాహరణ. కంచే చేను మేసిందన్న చందాన 1.89 కోట్ల అవినీతి కుంభకోణం వెలుగులోకి రావడం గమనార్హం.

రసీదులతో మోసం చేశారిలా..!!

చియ్యవరంలో సంఘమిత్రలు మునిలక్ష్మి, మునిశేఖర్ లు పొదుపు మహిళలను నమ్మకమనే ఆయుధంతో.. రసీదులనే ఆధారాలతో నిలువునా ముంచేశారని జరిగిన సంఘటన చెబుతోంది. వీరిలో మునిలక్ష్మి బ్యాంకు మిత్ర కూడా. ఆమె ప్రతిభను నమ్మి యూనియన్ బ్యాంకు కరస్పాండెంట్ ఉద్యోగం ఇచ్చి ఆర్థిక లావాదేవీల మిషన్‌ను ఆమె చేతిలో పెట్టింది. అదే ఆమెకు వరంగా మారగా, పొదుపు మహిళలకు శాపంగా మారింది. సభ్యులు నేరుగా బ్యాంకుకు వెళ్లి అప్పు చెల్లించాల్సింది బదులు బ్యాంకు మిత్ర అయిన సంఘమిత్ర చేతికి ఇవ్వడంతో అవినీతికి దారులు పడ్డాయి. మరో సంఘమిత్ర ఆమె బాటలోనే నడవడంతో మహిళలందరూ నమ్మకంగా వారి వద్దే డబ్బు కట్టేవారు. రుణాల విషయానికి వస్తే.. ఒక గ్రూపు రెండేళ్ల కాలపరిమితితో రూ. 10 లక్షలు రుణం తీసుకుంటే, ఆ మొత్తాన్ని వడ్డీతో సహా గడువులోగా చెల్లించాల్సి ఉంటుంది. అయితే చియ్యవరంలో పొదుపు సంఘాలు బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలకు అప్పు మొత్తం కట్టేసినా, సంఘమిత్రలు సగం రుణమే చెల్లించేవారు. గ్రూపు సభ్యులు ఎవరైనా ప్రశ్నిస్తే ముని లక్ష్మి బ్యాంకు కరస్పాండెంట్ ఖాతా నుంచి తక్కిన మొత్తాన్ని అందజేసే వారు. బ్యాంకు సీళ్ళు సైతం వారి వద్దే ఉంచుకుని మహిళలను మోసం చేసినట్టుగా తెలుస్తోంది. చియ్యవరం ఘటనపై కలెక్టర్ ఉన్నత స్థాయి విచారణకు ఆదేశిస్తే అసలు దొంగలెవరో బయటపడే అవకాశం ఉంది. యూనియన్ బ్యాంకుపై వస్తున్న ఆరోపణలపై మేనేజర్‌ను వివరణ కోరగా తాను ఆసుపత్రిలో ఉన్నానంటూ మాటదాట వేయడం గమనార్హం.



గూడూరులో...

పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

'స్వచ్ఛతా హి సేవ' ర్యాలీలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, యంత్రాంగం

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని 'స్వచ్ఛతా హి సేవ' ర్యాలీల్లో నేతలు, అధికారులు ఉద్ఘాటించారు. తిరుపతి నగరంలో ఎంఎల్‌ఎ ఆరణి శ్రీనివాసులు, ఎంఎల్‌సి సిపాయి సుబ్రమణ్యం, కమిషనర్ ఎన్.మౌర్య ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం మహతి ఆడిటోరియం నుంచి తారకరామ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన తిరుపతిని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమని అన్నారు. ప్రధాని మోడీ స్ఫూర్తితో స్వచ్ఛభారత్‌ను సక్సెస్ చేయాలన్నారు. స్వచ్ఛత హి సేవలో భాగంగా వేస్ట్ ఆర్ట్, వాల్ ఆర్ట్ పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ చెకప్ చేయిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మహిళా వర్సిటీ వి.సి.ప్రొఫెసర్ ఉమ, రిజిస్ట్రార్ రజని, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి, టూరిజం రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, సెట్విన్ సిఈఓ మురళీకృష్ణ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్ పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని సరస్వతీబాయి పురపాలక పాఠశాలలో 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛమైన నీరు తాగడం ద్వారా పూర్తి ఆరోగ్యంగా ఉంటామన్నారు. శ్రీకాళహస్తి పట్టణం భాస్కర్ పేటలో ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు, విద్యార్థులకు ఉచిత వైద్యం అందించి మందులు పంపిణీ చేశారు. విద్యార్థులకు నులిపురుగుల దూరంగా ఉండేందుకు మాత్రలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం ఇన్ ఛార్జ్ కమిషనర్ లలిత పాల్గొన్నారు.

గూడూరులో... ఎంఎల్‌ఎ పాశం సునీల్‌కుమార్, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. రోడ్లపై ఉన్న చెత్తను స్వయంగా చీపురు పట్టి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నాయకులు శీలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, పులిమి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఓజిలిలో... స్వచ్ఛతా హి సేవలో భాగంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో వి రజినీకాంత్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డి మోహన్, ఎంఈఓ శైలజ, ఆరోగ్యబ్యాంక్ ఎఈ సుమన్ రెడ్డి, ఆర్‌ఐ విజయ్ కుమార్, ఏపీఓ ఉషారాణి పాల్గొన్నారు. నారాయణవనం మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో ర్యాలీలు, మానవహారం, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో డివైఇవో, ఎంఇవో ప్రభార్కార్ రాజు, ఎంపీడీఓ కష్ణమూర్తి, ఈఓపిఆర్‌డి వేనయ్య పాల్గొన్నారు.

యువతకు ఏచూరి స్ఫూర్తి



ఏచూరి సంస్మరణ సభలో లెఫ్ట్, కాంగ్రెస్ నేతలు

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

వ్యక్తిత్వ వికాసంతో కమ్యూనిజం భావాజలం కలిగిన కామ్రేడ్ సీతారాం ఏచూరి తన ప్రసంగాలతో అందరి దష్టిని ఆకర్షించిన గొప్ప మానవతావాది అని వక్తలు ఉద్ఘాటించారు. మంగళవారం కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ ఆధ్వర్యంలో తిరుపతి ప్రెస్ క్లబ్లో సిపిఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభను వామపక్ష రాజకీయపార్టీలు, వివిధ కార్మిక సంఘాల నాయకులతో కలిసి నిర్వహించారు. సీపియం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ తిరుపతితో సీతారాం ఏచూరికి ప్రత్యేక అనుబంధం ఉందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షాలను పక్కకు నెట్టేసి నల్ల చట్టాలను అమలులోకి తీసుకొచ్చారన్నారు. సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఎస్వీయు మాజీ ఉపకులపతి రాంమ్మూర్తి మాట్లాడుతూ ఇందిరా గాంధీని ఎదురొడ్డి నిలిచిన సీతారాం ఏచూరి అన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అని సీతారాం ఏచూరిని అనడంలో అతిశయోక్తిలేదన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ కమ్యూనిస్టుగా గుర్తింపు పొందిన సీతారాం ఏచూరి భారతీయ పురాణాలు పూర్తిగా అవగాహన కలిగిన వ్యక్తిగా తన వైవాహికం, సతానంపై పార్లమెంటు సాక్షిగా ప్రపంచానికి చెప్పారని అన్నారు. ఈ సంస్మరణ సభలో మాజీ ఎంఎల్సి యండపల్లి శ్రీనివాసులరెడ్డి, నాయకులు చిన్నం పెంచులయ్య, హరిక్రిష్ణ, వెంకటరత్నం, కుమార్‌రెడ్డి, యార్లపల్లి గోపి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం సవాళ్లకు సమాధానం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ప్రపంచ వ్యాప్తంగా పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలు ఆందోళన కలిగిస్తున్నాయని, ఆంధ్ర ప్రదేశ్ లో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం అనేక సవాళ్లకు సమాధానం చూపగలవని మెక్సికో ప్రతినిధి బృందానికి నేతృత్వం వహిస్తున్న మెక్సికో ప్రభుత్వ ఏరియా డైరెక్టర్ డియాజ్ మరియా స్పష్టం చేశారు. తిరుపతి జిల్లాలో చేస్తున్న మూడు రోజుల పర్యటనలో భాగంగా మూడవ రోజు 17వ తేదీన రామచంద్రాపురం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో స్థానిక రైతు సి. నాగరాజు వ్యవసాయ క్షేత్రంలో స్వయంగా విత్తనాలు వేసి ఏటీఎం, ఏ గ్రేడ్, డ్రాట్ ప్రూఫింగ్ మోడళ్లను వేసే ప్రక్రియలో పాలుపంచుకొన్నారు. కుప్పం బాదూర్ గ్రామంలో పర్యటించి సూర్యమండలం నమూనా లో తక్కువ విస్తీర్ణంలో వివిధ రకాల ఆకుకూరలు, కాయగూరలను పండించే పద్ధతులను తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ సీనియర్ అధికారులు చక్రాల చంద్రశేఖర, కె . సురేష్ బాబు, స్మితా జాకోబ్, డాక్టర్ రాజగోపాల్, ఏపీసీఎన్ఎఫ్ తిరుపతి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం పాల్గొన్నారు.

సంతానోత్పత్తికి అత్యుధునిక వైద్యం 'ఫెర్టిలిటీ-9'

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి ఫెర్టీ9 పెర్టిలిటీ సెంటర్లో సంతానోత్పత్తికి అత్యాధునిక వైద్యం అందిస్తున్నట్లు ప్రముఖ వైద్యులు డాక్టర్ దీప్తి దామోదరం, డాక్టర్ సునీత సాధు తెలిపారు. స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులోని డీమార్ట్ ఎదురుగా ఉన్న ఆ ఆసుపత్రి వద్ద మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మాతృత్వం సహజమైన మైలురాయిగా చూస్తుంటారని, చాలా జంటలకు, ఈ ప్రయాణం మానసికంగా సమస్యలు, వంధ్యత్వానికి సంబంధించిన సామాజిక అపోహలతో నిండి ఉంటుందన్నారు. ప్రామాణిక ఐవిఎఫ్ సంరక్షణ కేంద్రం కోసం పెరుగుతున్న అవసరాన్ని గుర్తించి, ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ ఇటీవల తిరుపతి వాసులకు అందుబాటులోకి తెచ్చేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. డాక్టర్ జ్యోతి ప్రియా, డాక్టర్ కీర్తి ప్రియ, ఆసుపత్రి సీఎం జ్ఞాన శేఖర్, హెచ్ ఆర్ మానస పాల్గొన్నారు.

కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేయాలని ర్యాలీ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

కానిస్టేబుల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరుద్యోగులు మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక బాలాజీ కాలనీ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ వెస్ట్ చర్చి, కలెక్టర్ బంగ్లా, ఎంఆర్ పల్లి సర్కిల్, న్యూ బాలాజీ కాలనీ మీదుగా ఆర్డిఓ కార్యాలయం వరకు సాగింది. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఏవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయచంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి మాట్లాడుతూ గత ప్రభుత్వం 6,100 కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిందని, కోర్టు కేసు వల్ల అది నిలిచిపోయింది అన్నారు. నోటిఫికేషన్ అనంతరం 95,208 రాత పరీక్షలు అర్హత సాధించారని, వీరికి ఇప్పటివరకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించుకోవడం శోచనీయమన్నారు. చిత్తూరు జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న నారా లోకేష్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరారు.

రోగిని జాగ్రత్తగా చూసుకోవాలి : డాక్టర్ జి.రవిప్రభు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

రుయా ఆసుపత్రి ఆవరణలో ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి ఏ చంద్రశేఖరన్, రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు ఆధ్వర్యంలో ప్రపంచ రోగి భద్రత దినోత్సవం పురస్కరించుకొని వైద్య విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి ఏ చంద్రశేఖరన్ మాట్లాడుతూ ప్రపంచ రోగుల భద్రత దినోత్సవం లో భాగంగా రోగికి అందించవలసిన పద్ధతులు గురించి, రోగికి కావలసిన వైద్యం అందించడంలో చూపవలసిన శ్రద్ధ, బాధ్యతలు గురించి అవగాహన కల్పించారు. డాక్టర్ జి రవి ప్రభు మాట్లాడుతూ రోగికి భద్రతా వసతులపై వివరించారు. ప్రసూతి వైద్యశాల సూపరిటెండెంట్ పార్థసారధి రెడ్డి, డాక్టర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

వరద బాధితులకు 'ఆపన్న హస్తం'



ప్రజాశక్తి - రేణిగుంట, యంత్రాంగం

వరద బాధితులకు విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. అమరరాజా సంస్థ నుంచి ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ఆంధ్రప్రదేశ్‌కు రూ.2 కోట్లు, తెలంగాణాకు కోటి రూపాయలను అందించారు. అమరరాజా గ్రూప్ సహ వ్యవస్థాపకురాలు గల్లా అరుణకుమారి, ఎనర్జీ అండ్ మొబిలిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విక్రమాదిత్య గౌరినేనిలు హైదరాబాద్‌లో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, విజయవాడలో సిఎం చంద్రబాబునాయుడుకు విరాళాలను చెక్కుల రూపంలో అందజేశారు. సమాజానికి సేవ చేయడంలో అమరరాజా గ్రూప్ ఎపుడూ ముందుంటుందని అన్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ ఆర్థిక సహాయం

తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నేతృత్వంలో అధికారులు, సిబ్బంది తమ వంతు సహాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి 4 లక్షల 90వేల రూపాయల చెక్కును స్వయంగా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌కు అందజేశారు.

ఎస్వీ యూనివర్సిటీ ఉద్యోగులు రూ.47 లక్షల రూపాయల చెక్కును మంత్రి నారా లోకేష్‌కు అందజేశారు. వర్సిటీలోని టీచింగ్, నాన్‌టీచింగ్, టైంస్కేల్, ఎన్ఎంఆర్, రిటైర్ ఎంప్లాయీస్ కలిసి అందజేసిన ఒక్కరోజు వేతనాన్ని వీసీ ఆచార్య అప్పారావు,రిజిస్ట్రార్ భూపతినాయుడు చెక్కురూపంలో అందజేశారు. ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడుతూ టైంస్కేల్ ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయస్సును 60 నుంచి 62 ఏళ్ళకు పెంచాలని కోరారు. ఎన్ఎంఆర్ ఉద్యోగులకు టైంస్కేల్ ను వర్తింపజేయాలని కోరారు.

జీవో 85ను రద్దు చేయాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్యానికి రక్షణ ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యులకు పీజి కోర్సుల కోటాను తగ్గించడమే కాకుండా స్పెషలైజేషన్ అవకాశం లేకుండా చేసే జీవో ఎంఎస్ నెంబర్ 85ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు పరచాలని ఏపి పిహెచ్సి వైద్యుల అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ క్రిష్ణచైతన్య విజ్ఞప్తి చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 2500 మంది పిహెచ్సి వైద్యుల భవిష్యత్‌కు హాని కలిగించే 85 జీవోను రద్దు చేయాలన్నారుర. ప్రభుత్వం స్పందించని పక్షంలో నిరసన దీక్షలు చేస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పిహెచ్సి వైద్యులు హమీద్, శివకుమార్, ఉదయ్కుమార్, సత్యప్రియ, జుబేర్, చైతన్య, ఉదయశ్రీ, స్రవంతి, సాయిహరిణి పాల్గొన్నారు.

'నగర వనం'కు శ్రీకారం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి అటవీశాఖ అధికారులు మంగళవారం 'నగర వనం' కు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా పట్టణ శివారులో గల కైలాస గిరుల్లో వంద మొక్కలు నాటారు. జిల్లా అటవీ అదికారి జి. సతీష్ ఆధ్వర్యంలో వివిధ జాతులకు సంబందించిన 100 మొక్కలు కైలాస గిరుల్లో నాటారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి సతీష్ మాట్లాడుతూ... శ్రీకాళహస్తికి నగరవనం మంజూరు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ నగర వనంలో మియావాకి ప్లాంటేషన్, నక్షత్రవనం, రాసి వనం, వాకింగ్ పాత్, ట్రెక్కింగ్, కొన్ని సాహస క్రీడలను కూడా శ్రీకాళహస్తి నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అటవీశాఖాధికారి జ్ఞాన ప్రకాష్ రావు, అటవీ క్షేత్రాధికారి లోకేష్, సిబ్బంది, బైరాజు కండ్రిగ వీఎస్ఎస్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

'ఎంజీఎం'లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంజీఎం పాఠశాలలో మంగళవారం గ్రాండ్ పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థుల అవ్వ, తాతలు మధ్యాహ్నం భోజనం తీసుకుని వచ్చి పిల్లలకు దగ్గరుండి తినిపించారు. వాళ్లతో ఆడుతూ పాడుతూ సరదాగా గడిపారు. అంతేకాకుండా పాఠశాల తరఫున గ్రాండ్ పేరెంట్స్ డే సందర్భంగా వారితో ఆడించి, పాడించి ఉత్సాహపరిచి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం పాఠశాల డైరెక్టరు గుడ్లూరు మయూర్ పాల్గొన్నారు.

నులిపురుగులను నిర్మూలిద్దాం : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్



శ్రీకాళహస్తిలో విద్యార్థులకు మందులు పంపిణీ

పిల్లలకు చదువుతో పాటు మంచి ఆరోగ్యం చాలా అవసరం అని, విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నగరపాలక ఉన్నత పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. భోజనం చేసిన పిల్లలకు చప్పరించే ఆల్బెండజోల్ 400 ఎం.జి మాత్రలు మింగించారు. నులిపురుగుల బారిన పడకుండా శారీరక, మానసిక ఆరోగ్యం,రోగ నిరోధక శక్తి పెంపొందాలన్నా పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని అన్నారు. జిల్లాలో మొత్తం 4,93,608 మంది విద్యార్థులు ఉండగా అందులో అంగన్వాడీ కేంద్రాల నందు 98,405 మంది, ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నందు 3,15,915 మంది, ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటర్ మీడియట్ నందు 74,523 మంది, బడిబయట పిల్లలు(10-19సం) 4,765 మంది ఉన్నారని, అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు అందేలా చూడాలని డిఎంహెచ్ఓకు సూచించారు. జిల్లా వైద్యాధికారి శ్రీహరి, డిఇఒ శేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జయలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్ఒ సుధారాణి పాల్గొన్నారు.

శెట్టిపల్లి భూములు పరిశీలన

ప్రజాశక్తి -తిరుపతి టౌన్



శెట్టిపల్లి భూములను మంగళవారం తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. దీర్ఘకాలికంగా నలుగుతున్న శెట్టిపల్లె భూ సమస్యకు పరిష్కారం చూపాలని ఏళ్ళ తరబడి బాధితులు ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరుగుతూ వినతులు ఇస్తూనే ఉన్నారు. ప్రభుత్వాలు మారినా, అధికారులు మారినా సమస్యకు పరిష్కారం చూపడంలో జాప్యం జరుగుతోందని శెట్టిపల్లి భూ బాధితులు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఎదుట వాపోయారు. మంగళవారం శెట్టిపల్లె భూములను కమిషనర్ మౌర్య రెవెన్యూ డిప్యూటీ తహసీల్దార్ ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. నగరపాలక సంస్థలో శెట్టిపల్లి రైతులు, భూ బాధితులు, ఫ్లాట్ల కొనుగోలుదారులకు పరిష్కారం చూపేంత నిధులు లేవని కమిషనర్ తెలిపారు. శెట్టిపల్లి భూ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు రాధాకష్ణ మాట్లాడుతూ ఫ్లాట్లు అయినా కేటాయింపు చేసి, గ్రావెల్ ద్వారా రోడ్డు మార్గాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తొందర్లో ఇందుకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభిస్తామని కమిషనర్ మౌర్య బాధితులకు భరోసా ఇచ్చారు.

శ్రీవారి భక్తులకు నాణ్యమైన భోజనం అందించాలి : ఈవో

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తుల ఆరోగ్య భద్రతకు టీటీడీ అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, అందుకే తిరుమలలోని హోటళ్ల వ్యాపారులకు ఆహార భద్రత విభాగంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు టీటీడీ ఈవో జె శ్యామలరావు తెలిపారు. ఆస్థాన మండపంలో టీటీడీ ఆరోగ్య, ఎస్టేట్స్ విభాగాలు ఆహార భద్రత విభాగంతో కలసి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఈవో ప్రసంగిస్తూ తినుబండారాల దుకాణాలు, ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఆహార భద్రతా చట్టాలను పాటించాలని, లేనిపక్షంలో ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. డిప్యూటీ ఈవోలు ఆశాజ్యోతి, వెంకటేశ్వరులు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన ప్రసాద్, విఎస్‌వో సురేంద్ర, ఫోస్టాక్ ట్రైనర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

నేడు పౌర్ణమి గరుడసేవ

తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబరు 18వ తేదీన పౌర్ణమి గరుడసేవ జరగనుంది. రాత్రి 7 నుండి రాత్రి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు సువర్ణకాంతులీనుతున్న గరుడునిపై తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు.

శాస్త్రోక్తంగా చక్రస్నానం

తిరుమలలో అనంత పద్మనాభవ్రతం సందర్భంగా మంగళవారం ఉదయం శ్రీవారి పుష్కరిణిలో శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో చివరి రోజున, వైకుంఠ ద్వాదశి, రథసప్తమి, ఆనంత పద్మనాభవ్రతం పర్వదినాలలో మాత్రమే చక్రస్నానం నిర్వహిస్తారు.

ఈవో, అదనపు ఈఓ విస్తత తనిఖీలు

టిటిడి ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి మంగళవారం తిరుమలలోని సిఆర్ఓ జనరల్, నారాయణగిరి షెడ్లు, క్యూ లైన్‌లను తనిఖీ చేశారు. గత మూడు రోజులుగా వరుస సెలవులు, పెరటాసి మాసం రావడంతో తిరుమలలో భక్తుల రద్దీ పెరగడంతో పాటు, ఎస్ఎస్‌డీ టోకెన్లు లేని భక్తులకు దాదాపు 20 నుండి 24 గంటల సమయం శ్రీవారి దర్శనానికి పడుతోందన్నారు. నారాయణగిరి షెడ్లు, బయట క్యూ లైన్ల వద్ద అన్నప్రసాదాలు, పాలు, తాగునీరు పంపిణీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, డిప్యూటీవోలు భాస్కర్, హరేంద్రనాథ్, వి ఎస్ ఓ సురేంద్ర, సిపిఆర్వో టి.రవి పాల్గొన్నారు.

32 మందిపై బైండోవర్ కేసులు

తిరుమల ఒన్ టౌన్, టు టౌన్, క్రైమ్ పోలీస్ లు తిరుమలలో అనుమానాస్పదంగా, ఎటువంటి గుర్తింపు కార్డులు లేకుండా తిరుగుతున్న 32 మంది వ్యక్తులను పట్టుకొని వారి పైన కేసు నమోదు చేశారు. తిరుపతి తాసిల్దార్ వద్ద బైండోవర్ కోసం పంపామని లా అండ్ ఆర్డర్ పోలీసులు తెలిపారు.

నేడు డిసెంబర్ ఆర్జితసేవా కోటా విడుదల

శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన డిసెంబరు నెల కోటాను సెప్టెంబరు 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవాటికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం సెప్టెంబరు 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు సెప్టెంబరు 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయి.



తనిఖీల్లో భాగంగా ప్రసాదాలను రుచి చూస్తున్న ఈవో

అప్రమత్తంగా వుండాలి

సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళా భద్రతపై అవగాహన సమావేశంలో శ్రీసిటీ పోలీసుల ఉద్బోధ


మహిళా కార్మికులకు అవగాహన కల్పిస్తున్న శ్రీ సిటీ పోలీసులు

ప్రజాశక్తి - సత్యవేడు: సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, మహిళా భద్రత, స్నాచింగ్ ఇతరత్రా నేరాల పట్ల అప్రమత్తంగా వుండాలని శ్రీసిటీ పోలీసులు సూచించారు. కార్మికులకు అవగాహన కల్పించి, నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంగళవారం వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీసిటీ డీఎస్పీ జీవీఎస్ పైడేశ్వరరావు, సిఐ బివి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉద్యోగాలు, లోన్లు, లాటరీల పేరిట మోసపూరిత ప్రకటనలతో సైబర్ నేరగాళ్ల ఫోన్ కాల్స్, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను పలు రకాలుగా ప్రలోభ పెడుతూ, భయ పెడుతూ వారి బ్యాంకు ఖాతాల నుండి డబ్బులు తస్కరిస్తున్నారని తెలిపారు. ఈ నేరాల బారిన పడి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా తెలియని వ్యక్తులు, నెంబర్ల నుంచి వచ్చే మెసేజ్‌లు, లింకులకు స్పందిచవద్దని సూచించారు. వాటిని వెంటనే తొలగించాలన్నారు. భయపెడుతూ ఫోన్లు వస్తే ఏమాత్రం ఆందోళనకు గురి కాకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. అనుకోకుండా ప్రమాదాలు సంభవిస్తే, హెల్మెట్ వాడడం వల్ల కనీసం ప్రాణాలైనా రక్షించుకునే అవకాశం ఉందన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేటపుడు హెల్మెట్ ధరించకపోవడం, ట్రిపుల్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడడడం, మద్యం సేవించి వుండడం నేరంగా పరిగణిస్తారన్నారు. పట్టుబడితే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. రోడ్లు, కూడళ్ల వద్ద ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని హితవు పలికారు. అతివేగం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. మహిళా కార్మికుల భద్రతపై అవగాహన కల్పిస్తూ, పరిశ్రమలకు వెళ్లే మార్గంలో, పరిశ్రమల లోపల వారి భద్రతపై తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. పరిశ్రమలకు వెళ్లేటపుడు వాహనాల కోసం వేచి వున్నప్పుడు, బస్ స్టాప్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కొందరు ఏదో సాకుతో మాటలు కలిపి చైన్ స్నాచింగ్ కు పాల్పడే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. పని ప్రదేశాలలో, బయట లైంగిక వేధింపులకు గురైతే వెంటనే 100 లేదా 112 లేదా 1090 ఫోన్ నెంబర్ల ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మహిళా కార్మికుల భద్రతకు పెద్దపీట వేస్తూ అవసరమైన చోట్ల సీసీ కెమెరాల ఏర్పాటు, ఇతర ప్రత్యేక చర్యలు చేపట్టాలని పరిశ్రమ యాజమాన్యానికి సూచనలిచ్చారు. గంజాయి వాడకం, కోడిపందేలు, పేకాట వంటి చట్ట విరుద్ధమైన కార్యకలాపాలపై ఏదైనా సమాచారం వున్నా పోలీసులకు తెలపాలన్నారు. వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తూ అత్యుత్తమ పారిశ్రామిక వాడగా ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్న శ్రీసిటీ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు పరిశ్రమల యాజమాన్యాలు, కార్మికులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఇక్కడ ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు పోలీసు శాఖకు సహకరిస్తున్న శ్రీసిటీ సెక్యూరిటీ విభాగాన్ని అభినందిస్తూ, శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీసిటీ ఎస్ఐ హరిప్రసాద్, శ్రీసిటీ సెక్యూరిటీ హెడ్ వై రమేష్, వెర్మీరిన్ పరిశ్రమ మానవ వనరుల విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

భారీగా సెల్‌ఫోన్లు రికవరీ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : వివిధ ప్రాంతాల్లో చోరీకి గురైన సెల్ ఫోన్లు భారీగా రికవరీ చేసినట్లు ఎస్‌పి సుబ్బారాయుడు తెలిపారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో సెల్ ఫోను పోగొట్టుకున్న వారి కోసం ప్రత్యేకంగా తిరుపతి జిల్లా పోలీస్ వారు ఏర్పాటు చేసిన మొబైల్ హంట్ (వాట్సాప్ 9490617873) అప్లికేషన్ సేవల ద్వారా, సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై గతంలో పది విడతలలో సుమారు రూ.6 కోట్ల7లక్షల40వేల విలువ గల 3,530 సెల్ ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడమైనది తెలిపారు. గత 15 రోజుల నుండి ఇప్పటి వరకు 11 వ విడతలో రూ.62 లక్షల విలువ గల 310 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించడమన్నారు. ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోన్లు పోగొట్టుకుంటే పోలీసులకు వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. చోరీకి గురైన సెల్ ఫోన్లు రికవరీ చేసేందుకు కృషి చేసిన పోలీస్ సిబ్బందిని ఆయన అభినందించి ప్రశంస పత్రాలు అందించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్‌పి లు వెంకట్రావు, రవి మనోహర ఆచారి, సైబర్ క్రైమ్ సీఐ వినోద్ కుమార్ సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళాలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : విజయవాడ వరద బాధితులకు 25 వేల రూపాయలను గూడూరు రైతు బజార్ అసోసియేషన్ ఎమ్మెల్యే సునీల్ కుమార్‌కు మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ అధ్యక్షులు మనపాటి శ్రీనివాసులు, కార్యదర్శి జోగి శివకుమార్, సుధ , మణి, తదితరులు పాల్గొన్నారు. గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు ప్రాంతంలోని చేనేత సంఘం 50 వేల రూపాయలు, 20 వేల రూపాయలు విలువ చేసే చేనేత చీరలను ఎమ్మెల్యేకు మాజీ వైస్ ఎంపిపి మట్టం శ్రావణి అధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో చేనేత సభ్యులు పాల్గొన్నారు. శ్రీ స్వర్ణంధ్రా భారతి స్కూల్ విద్యార్థులు, ఉత్తరాంధ్ర, విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఎమ్మెల్యేకు 65,420 రూపాయలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ వరద బాధితులకు విద్యార్థుల చేయూత అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పెల్లేటి నవకోటి నాయుడు, సునీల్ రాజ్, హరికృష్ణ, సింధులతో పాటు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు విరాళం అందిస్తున్న దాతలు

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మున్సిపాల్టీ పరిధిలోని చిన్న రాజకుప్పం, చెర్లోపల్లి, నెత్తం గ్రామాల్లో ఉన్న పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి, మౌలిక వనరుల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తున్నట్లు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయబాబు తెలిపారు. చెర్లోపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలకు ఆయన ఒక బీరువా, కుర్చీలు, నోటు పుస్తకాలు, పెన్నులు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ మూడు గ్రామాల్లోని పాఠశాలలకు మరింత సహాయం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇ రవి నాయుడు, బాలాజీ నాయుడు, ధనపాల్, కుమార్ రెడ్డి, చంద్ర యాదవ్, అజయ్ చౌదరి, పాండురంగయ్య, టీచర్ జలజ, శంకర్ మందడి , జయచంద్ర రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: నాగలాపురం మండల కేంద్రంలోని వర్తక సంఘ కళ్యాణ మండపంలో పౌష్టికాహార మాసోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పిచ్చాటూరు ఐసిడీఎస్ ప్రాజెక్టు అధికారిణి శోభారాణి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రాధాన్యం, సమస్య నివారణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సింధు శ్యామ్, జెడ్‌పిటిసి సుమతి మహేష్ రెడ్డి, సర్పంచ్ సుధా చిన్న దొరై, వైస్ సర్పంచ్ సునీత, అంగన్‌వాడీ సూపరువైజర్ శ్రీదేవి, టిడిపి నాయకులు, అంగన్‌వాడీ వర్కర్స్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలో మేర్లపాల పంచాయతీలో సర్పంచ్ చొరవతో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. మండలంలోని మేర్లపాక పంచాయతీలోని బీసీ కాలనీ వాసులకు కొత్త బోరు నుండి కొత్త పైప్ లైన్ దాదాపు 160 మీటర్లు జెసిపి సాయంతో నూతన పైపులైను ఏర్పాటు చేసి తాగునీటిని అందించారు.

పరిసరాల శుభ్రత ఆరోగ్యానికి భద్రత

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలోని ఎండి పుత్తూరులోస్వచ్ఛత హీ సేవను నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ మోహన ప్రియ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పరిసరాల శుభ్రత పై ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

'బాల్య వివాహాలు చేయడం నేరం'

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలోని ముసలిపేడు, బత్తినయ్య కాలనీ, ఆర్ వి కండ్రిగ, చిన్నప్ప గుంట గ్రామాలలో ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ కోఆర్డినేటర్ సుభాష్ చంద్రయ్య మాట్లాడుతూ చిన్న వయసులో బాల్యవివాహాలు చేయడం వల్ల శారీరక దృఢత్వాన్ని కోల్పోతారని ఆడపిల్లలు ఆరోగ్యకరంగా ఉండలేరని తెలిపారు. ప్రతి ఆడబిడ్డ చదువుకోవాలని చదువు ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ కార్యకర్తలు సుమలత, రాజేశ్వరి ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతి పాల్గొన్నారు.

శిథిలావస్థలో జారే బండ!



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలోని మార్కెట్ మండి వద్దవున్న మున్సిపల్ పార్కులో చిన్నపిల్లలు జారే బండ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. పిల్లలు ఎవరైనా పొరపాటున ఈ జారే బండలో జారితే గాయాలు జరిగే ప్రమాదం ఉంది. బాగు చేయాలని పిల్లల తల్లిదండ్రులు కోరు తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే చర్య తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఎస్వియూలో పిజి తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - క్యాంపస్ :
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో 2024 -25 విద్యా సంవత్సరానికి మొదటి విడతలో ఎ ఎస్సీ, ఎంఎ, ఎంకాం కోర్సులు చదవడానికి పిజి చేరిన విద్యార్థులకు తరగతులు ప్రారంభమయ్యాయని , క్రమం తప్పకుండా తరగతులు జరుగుతున్నాయని రిజిస్ట్రార్ ఆచార్య ఎం.భూపతి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్వీయూలో వివిధ కోర్సుల్లో పిజి చేరిన విద్యార్థులకు మొదటి సెమిస్టర్ సిలబస్ తో తరగతులు ప్రారంభమయ్యాయని విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరు కావాలని, హాజరు శాతం తగ్గిన విద్యార్థులను పరీక్షలకు అనుమతించబోమని, హాజరు తగ్గిన విద్యార్థులకు నిబంధనల ప్రకారం స్కాలర్షిప్ సౌకర్యం కూడా వుండదని సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య తులసీ రామకృష్ణారెడ్డి, ఆచార్య పద్మనాభం, ఆచార్య నరసయ్య ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

విశ్వకర్మకు ఘన నివాళి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్ : విశ్వకర్మ జయంతి పురస్కరించుకొని చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ఘనంగా పుష్పాంజలి ఘటించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జేసీ మాట్లాడుతూ విశ్వకర్మ కమ్మరి, వడ్డెర, స్వర్ణకార, శిల్ప వంటి వృత్తులను సష్టించి సమాజానికి అవసరమైన వస్తువులను తయారు చేసుకునేలా ఎనలేని కృషి చేశారని తెలిపారు. జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడొద్దు: సిఐ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: యువత చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని శ్రీకాళహస్తి 1వ పట్టణ సిఐ డి గోపి సూచించారు. ఎస్‌పి సుబ్బరాయుడు ఉత్తర్వుల మేరకు శ్రీకాళహస్తి పట్టణంలోని రాలయసీమ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు డ్రగ్స్, మహిళలపై జరిగే నేరాలు, సైబర్ క్రైమ్స్, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ డి గోపి మాట్లాడుతూ..కొంతమంది యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ భవితను నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాలు వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఇక ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించకూడదని, అలా ఎవరైనా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న శ్రీకాళహస్తి సిఐ డి గోపి

ఎమ్మెల్యేపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

ముఖ్యమంత్రికి టిడిపి నాయకుల వినతి

ప్రజాశక్తి - సత్యవేడు:
తమ నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తి వేయాలని సత్యవేడు నియోజక వర్గంలోని అన్నీ వర్గాల ప్రజలు, టిడిపి శ్రేణులు ముఖ్యమంత్రి చంద్రబాబుకి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు కూటమి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే పై సొంత పార్టీకే చెందిన కొందరు పెత్తందార్లు కుట్ర పన్నారని పేర్కొన్నారు. పదిరోజుల పాటు నియోజక వర్గంలోని ఏడు మండలాల్లో ఎమ్మెల్యేకు మద్దతుగా దళిత సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఆందోళన చేపట్టాయన్నారు. సర్వ మత ప్రార్ధనలు నిర్వహిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ఆదిమూలం చేసిన సేవలను గుర్తించి వెంటనే సస్పెన్షన్ ఎత్తి వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవిందస్వామి, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ వరప్ప గోవింద రాజులు, మాణిక్య రెడ్డి, ఆనందరావు, జీవన్ నటరాజన్, దేవరాజులు , సుబ్రహ్మణ్యం, బాలన్, అయ్యప్ప, ముని బాబు, నరేష్ గోపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : స్థానిక మున్సిపల్ వైస్ ఛైర్మన్, మాజీ జెడ్‌పిటిసి, బలిజ సంఘం సీనియర్ నాయకులు, విద్యాసంస్థల అధినేత, విద్యావేత్త డి జయప్రకాష్ (చిట్టి) 60వ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆయన నివాసానికి పలువురు బలిజ సంఘం నాయకులు వెళ్లి ఘనంగా శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన జన్మదిన కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా బలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ జయ ప్రకాష్ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారన్నారని ఆయనకు శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు చల్లగా మరెన్నో సేవా కార్యక్రమాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు బలిజ సంఘం అధ్యక్షులు శివ మెకానికల్, గోపి రాయల్, కొడగంటి రమేష్, కృష్ణయ్య, మునెయ్య, బలిజ సంఘం నాయకులు


మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి జయప్రకాష్‌ను సన్మానిస్తున్న బలిజ సంఘం నాయకులు

స్వచ్ఛ నీరు అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -రామచంద్రాపురం: మండల ప్రజలకు శుద్ధమైన తాగు నీటిని అందించటమే ప్రభుత్వ లక్ష్యంగా సిఎం ఆదేశంతో ముందుకు సాగుతున్నామని, ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు తాగడానికి మంచినీరు అందిస్తానని ఇచ్చిన మాట ప్రకారం స్వచ్ఛమైన మంచి నీటిని ప్రజలకు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ఇందులో భాగంగా చంద్రగిరి నియోజకవర్గంలో రామచంద్రాపురం మండలం, పివిపురం పంచాయతీ, బలిజపల్లి గ్రామంలో, కమ్మకండ్రిగ పంచాయతీ, మిట్టూరు ఏ ఏ డబ్ల్యూ కాలనీలో, సి రామాపురం పంచాయతీలలో మంగళవారం వాటర్ ప్లాంటును ప్రారంభించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకి ఉమ్మడి పార్టీ కార్యకర్తలు మేళతాళాలతో స్వాగతం పలికి శాలువా కప్పి, గజమాలతో సత్కరించారు. వేద పండితులు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే పులివర్తి నాని రిబ్బన్ కత్తరించి కుళాయి నీటిని సరఫరా చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వ ప్రాణులకు నీరు జీవనాధారమని చెప్పారు. కలుషితమైన నీటిని తాగి ఎంతోమంది అనారోగ్యం పాలవుతున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా అమలు పరుస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు స్వచ్ఛమైన మంచి నీరు అందించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. ప్రతి గ్రామంలో రక్షిత మంచినీటి పథకాలను ఆధునిక సాంకేతికతో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉమ్మడి కూటమి నాయకులు, ఎం తిరుమలరెడ్డి, జనార్దన్ చౌదరి, కే నరసింహారెడ్డి, కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొన్నారు.


తాగునీటి ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాని

'పొలం పిలుస్తోంది' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- చంద్రగిరి :
'పొలం పిలుస్తోంది' కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చంద్రికలు ఎమ్మెల్యే పులివర్తి నాని విచ్చేశారు. అధికారులు కూటమి పార్టీ నాయకులు ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికారు. అధికారులతో కలిసి పొలం పిలుస్తుంది పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అనధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటింటి ఓటర్ల సర్వే వేగంగా చేపట్టండి. : కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్ : తిరుపతి నియోజకవర్గ పరిధిలో చేస్తున్న ఇంటింటి ఓటర్ల సర్వేను వేగంగా నిర్వహించాలని ఓటర్ నమోదు అధికారి ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ఇంటింటి ఓటర్ల సర్వే నిర్వహణపై మంగళవారం తిరుపతి నగరపాలక సంస్థ సమావేశం మందిరంలో సూపర్ వైజర్లు, అసిస్టెంట్ సూపర్ వైజర్లతో తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎన్.మౌర్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అర్బన్ తహశీల్దార్ భాగ్యలక్ష్మి, డిటి జీవన్ పాల్గొన్నారు.

విద్యార్థుల పోరాటానికి మద్దతు: ఎంపి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: విద్యార్థుల పోరాటానికి తాను మద్దతు ఇస్తున్నాని ఎంపి డాక్టర్ గురుమూర్తి తెలిపారు. తిరుపతిలో సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ చేపట్టిన అఖిలపక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చిన్న పిల్లలు మొదలుకుని వైద్య విద్యార్థులు చదువుకునే కళాశాలల వరకూ మెరుగైన వసతుల కల్పనకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం వేలాది కోట్లు ఖర్చు చేసిందన్నారు. అన్ని విద్యార్థి సంఘాల నాయకులు సదాశయం కోసం సంఘటితమై పోరాటం చేసి లక్ష్యాన్ని సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో తుది వరకూ తాను అండగా వుంటానని ఆయన భరోసా ఇచ్చారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన అఖిలపక్ష సమావేశంలో అన్ని విద్యార్థి సంఘాల రాయలసీమ రీజన్ నాయకులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బిఎన్‌కండ్రిగ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాలలో, ఏకలవ్య గురుకుల పాఠశాలలో, పాఠశాలకు వెళ్లని పిల్లలకందరికీ ఒక సంవత్సరంలో నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఎంయల్ హెచ్‌పిలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బిఎన్ కండ్రిగ ఉన్నత ఉన్నత పాఠశాలలో ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు, ఎంఈవో, ఎంపిడివో త్రివిక్రమ రావు పాఠశాల విద్యార్థులకు పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. మండలంలో 6,213 మంది పిల్లలకు, 6,143 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. హాజరుకాని మిగిలిన పిల్లలకు ఈ నెల25వ తేదీన మింగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో కే రవీంద్రనాథ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ధనుంజయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్: నులిపురుగల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కే విబి పురం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలు పాఠశాలల విద్యార్థులకు వైద్య సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలను మింగించారు. పరిసరాలను, వ్యక్తిగతంగా పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్యవేడు: నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలు పాఠశాలల విద్యార్థులకు సంబంధిత వైద్య సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలను మింగించారు. దలవాయి అగ్రహారం, కోటమిట్ట, బిసి కాలనీ, శ్రీవిద్య స్కూల్ మధనంబేడు, దాసుకుప్పం తదితర ప్రాంతాల పాఠశాలలను ఆయా ఏఎన్ఎంలు సందర్శించి ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు జెడ్‌పిటిసి విజయలక్ష్మి, ఏఎన్ఎంలు సహాయమేరి, లతాదేవి, ఆశా వర్కర్ విద్య, అనురాధ, సుగుణ పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలోని ఎండి పుత్తూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణకు మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్‌హెచ్‌పి దివ్య, ఏఎన్ఎం లలిత, ఆశా వర్కర్ సునీత పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని ఎంఇవో ముని సుబ్రహ్మణ్యం పలు పాఠశాలలను మంగళ వారం తనిఖీ చేశారు. ఉద యం ప్రార్థనా సమయం లో మొదట ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థుల విద్య, కనీస వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నెలవాయిలోని జిల్లా పరిషత్ హైస్కూలులో మధ్యాహ్న భోజన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. బిఎన్ కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యటించి విద్యార్థుల చదువు ఏ స్థాయిలో వుందో విద్యార్థిని విద్యార్థులను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. వారి రోజువారి హోంవర్క్‌ను పరిశీలించారు, ప్రతి ఉపాధ్యాయులు విద్యార్థులకు రోజువారి హోంవర్క్ ఇచ్చి ఉదయం పాఠశాలకు వచ్చేటప్పుడు కచ్చితంగా హోంవర్కును చేసుకొని రావాలని ఇందుకు తల్లిదండ్రులదే బాధ్యతని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు పాఠశాలలో మాత్రమే క్రమశిక్షణతో కూడిన చదువును నేర్పిస్తారని, మిగిలిన సమయంలో విద్యార్థిని విద్యార్థుల విద్యపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం బిఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో పాటు ఎంఇవో మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు. విద్యార్థు లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఇవో మునిసుబ్రహ్మణ్యం

దొరవారిసత్రం : దొరవారిసత్రం మండల పరిధిలోని గొల్లపాలెం మండల ప్రాథమిక పాఠశాలను స్థానిక ఎంఈఓ కృష్ణయ్య-2 మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన వివిధ రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి విద్యార్థుల విద్యా విధానాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించారు. నిర్వాహకులకు సలహాలు సూచనలు అందించారు.

గృహ నిర్మాణ మంజూరు పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-సూళ్లూరుపేట : మండలంలోని కడపత్ర గ్రామ పంచాయతీలో గృహ నిర్మాణ మంజూరు పత్రాలను సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ మంగళవారం పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంలో ప్రస్తుతం 15 మందికి మంజూరు పత్రాలు అందాయని మిగతా పత్రాలను త్వరలో అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమీలా రాణి పాల్గొన్నారు.

'స్వచ్ఛతా హి సేవ' అవగాహన ర్యాలీ

కోట : కోట మండలంలో స్థానిక ఎంపీడీవో భవాని ఆధ్వర్యంలో స్వచ్ఛా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ, వివిధ శాఖ అధికారులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ, మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ వెంకటరమణ, ఎంపీడీవో భవాని, ఎంఈఓ దారా మస్తానయ్య, ఎంపిటిసి దారా సురేష్, పలు శాఖాధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకటగిరి రూరల్ : తిరుపతి జిల్లా వెంకటగిరి మండలంలోని అమ్మపాలెం గ్రామ పంచాయతీలో స్వచ్ఛత హి సేవ మంగళవారం నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచి మస్తాన్ రెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పి నాగమణి, ఏ ముని సాయి కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, వెలుగు సచివాలయ సిబ్బంది విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం వద్ద మున్సిపల్ శాఖ, సచివాలయ సిబ్బంది, పారి శుద్ధ్య కార్మికులు మున్సి ఎ్ల్ ఛైర్మన్ ఏ హరి, కమిషనర్ కేఎల్ఎం రెడ్డి ఆధ్వర్యంలో కలిసి మానవ హారం నిర్వహిం చారు.